# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవచనముల ఆధారంగా సభికులకు ముఖ్యమైన ఉపదేశములు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 01.09.2023 తేదీన - సభా ప్రాంగణము, మెన్డిటెట్‌గార్ట్, జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి.

నేడు అహ్మదియ్య జమాఅత్ జర్మనీ జల్సా సాలానా (వార్షిక సభ) విస్తృత స్థాయిలో జరుగుతున్నది. అల్‌హందులిల్లాహ్. సభలో పాల్గొంటున్న వారందరిని సభ ఉద్దేశములను పొందుటకు అనుగ్రహించుగాక! జల్సా ఒక ప్రధాన ఉద్దేశమును ఎంతో కలతతో వ్యక్తపరుస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఇట్లు తెలిపిరి. అదేమనగా వారి అలైహిస్సలాం బైఅత్ చేసిన వారు ధార్మిక విద్యను నేర్చుకోవలెను, ఆధ్యాత్మికతలో అభివృద్ధి చెందవలెను. అల్లాహ్ తఆలాతో అనుబంధము, అనురాగములో ముందడుగు వేయవలెను. దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూర్తిగా అనుసరించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ జర్మనీలో స్థాపించబడి ఈ సంవత్సరం వంద సంవత్సరములు కూడ అవుతున్నాయి. ఈ విషయములో మనము ఆనంద పడడంతో పాటు మనము ఈ వంద సంవత్సరములలో ఏమి సాధించాము? మనము మన విశ్వాసములను ఎంత వరకు రక్షించు కున్నాము? అని కూడ మనము గమనించవలెను. ఒక వేల మనము మనలో, మన సంతానములలో ఈ పవిత్ర మార్పు కలిగించుటకు ప్రయత్నించినచో మనము ఈ సందర్భమున చెల్లించవలసిన నిజమైన కృతజ్ఞత ఇదే. మనందరికి మన లక్ష్యము వైపు మార్గదర్శనము కలిగించు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని ప్రవచనములను ఇప్పుడు నేను మీకు వినిపింతును. వారు అలైహిస్సలాం ఇట్లనిరి. బైఅత్ చేయడంతో మాత్రమే అల్లాహ్ తఆలా రాజీ పడుతాడని మీరు భావించకండి. ఇది కేవలం పొట్టు. అసలు మూలము దాని లోపల వుంటుంది. కావున బైఅత్ చేసిన లేదా విశ్వాసమును ప్రకటిస్తున్న వ్యక్తి నేను పొట్టునా లేదా లోపలి మూలమునా అని తమను తాము పరిశీలించుకోవలెను.

ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చుట అనగానేమి? దీనిని వివరిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ముస్లిములు సోమరులుగా మారాలని నా ఉద్దేశము కానే కాదు. ఇస్లాం ఎవరిని సోమరులుగా మార్చదు. తమ వ్యాపారాలలో, ఉద్యోగములలో కూడ నిమగ్నము కావలెను. కాని దేవుని కొరకు కొంత సమయము కేటాయించకపోవడాన్ని నేను ఇష్టపడను. నమాజుల సమయములలో

నమాజులను విడిచి పెట్టకండి. ప్రతి విషయములో ధర్మమునకు ప్రాధాన్యతనివ్వండి. ప్రపంచము అసలు ఉద్దేశము కాకూడదు. అసలు ఉద్దేశము ధర్మము కావలెను. అప్పుడు ప్రాపంచిక పనులు సైతం ధార్మికంగా మారుతాయి. ఇంకా ఇట్లనిరి. అభివృద్ధికి ఏకైక మార్గము దేవుణ్ణి గుర్తించుటయే, అతనిపై సజీవ విశ్వాసము కలిగి వుండండి.

ఎట్టి పరిస్థితిలోనైనా ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనివ్వవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశిస్తు ఇట్లనిరి. చూడండి! మనుషులు రెండు రకాలుగా వుంటారు. ఒక రకం ప్రజలు ఇస్లాంను స్వీకరించి ప్రాపంచిక పనులలో, వ్యాపారములలో నిమగ్నమైపోతారు. షైతాన్ వారి తలపై సవారి చేయును. వ్యాపారము చేయుట నిషేధమని నా ఉద్దేశము కాదు. అనుచరులు వ్యాపారము కూడ చేసేవారు. కాని ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేవారు. వారు ఇస్లాం స్వీకరించిన తర్వాత ఇస్లాం గురించి తమ హృదయములను నమ్మకముతో పూరించే నిజమైన జ్ఞానమును పొందారు. అందుకే షైతాన్ దాడుల వలన వారు ఏ మైదానములో కూడ వెనకడుగు వేయలేదు.

ఇంకా ఇట్లనిరి. ధార్మిక ప్రగతి, ఆసక్తిని తగ్గించని వారి పట్ల నేను ఎక్కువ ఆశిస్తాను. ఈ ఆసక్తిని తగ్గించుకొనే వారిని షైతాన్ ఆవహించుకొనునని నేను భయపడుతున్నాను. కావున ఎన్నడు అలసత్వము వహించకూడదు.

ఇంకా ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్‌ను దహనము చేయుటకు ముస్లిమేతరులకు ఎలా ధైర్యము కలిగింది. ఎందుకనగా మనము పవిత్ర ఖుర్ఆన్ బోధనను ఆచరించడం వదిలి పెట్టాము. ఇందుకే వారికి ధైర్యము కలిగింది. విద్యాభివృద్ధి ఆశించేవారు పవిత్ర ఖుర్ఆన్‌ను శ్రద్ధతో పఠించవలెను. తెలియని చోట అడిగి తెలుసుకోవలెను. పవిత్ర ఖుర్ఆన్ ఒక ధార్మిక సముద్రము. దాని లోతులో పెద్ద అరుదైన విలువైన వజ్రములు వున్నాయి. ఎందరు ఆలోచిస్తు పవిత్ర ఖుర్ఆన్‌ను చదువుతున్నారో, దానిని ఆచరిస్తున్నారో మనము పరిశీలించవలెను.

ఇంకా ఇట్లనిరి. నిజమైన ధర్మమునకు పునాది దేవునిపై విశ్వాసము. దేవుణ్ణి నమ్మినప్పుడు స్వచ్ఛమైన సన్మార్గమును అనుసరించవలెను. దేవుని భయము వుండవలెను. నిష్టాపరుణ్ణి దేవుడు ఎన్నడు వ్యర్థము కానివ్వడు. ఆకాశము నుండి అతడు అతనికి సహాయము చేస్తాడు. దేవదూతలు అతనికి సహకరిస్తాయి. నిష్టాపరునిచే మహిమ వెలువడుతుంది. ఇంతకు మించి మరేమి కావలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశిస్తు ఇట్లనిరి. సత్య స్ఫూర్తి తమలో కలిగి వున్న, ప్రభావములు తమలో కలిగి వున్న నమాజ్ పాపముల నుండి రక్షిస్తుంది. ఆ నమాజ్ తప్పకుండా పాపములను దూరము చేస్తుంది. ఒక అభిరుచి, ఆనందము కలిగి వున్న దుఆ (ప్రార్థన)యే నమాజ్ మూలము, స్ఫూర్తి.

మనము నమాజులలో ఆనందము పొందుతున్నామా, మనము పూర్తిగా వస్తువులనే నమ్ముకొని వున్నామా అని మనము ఆత్మ పరిశీలన చేసుకోవలెను. మనము నమాజులను రక్షించుకొంటున్నచో మనము బైఅత్ హక్కు చెల్లిస్తున్నాము. లేనిచో చింతించవలసిన పరిస్థితియే.

విద్య, విజ్ఞానములో ప్రగతి, ధార్మిక గురువు శిష్యుని సత్సంబంధముల గురించి హుజూర్

అలైహిస్సలాం ఇట్లనిరి. ధార్మిక గురువు శిష్యుని సత్సంబంధముల సామెత ఉపాధ్యాయుడు విద్యార్థి వలె నుండునని గ్రహించవలెను. విద్యార్థి తన ఉపాధ్యాయునితో ప్రయోజనము పొందినట్లే గురువు నుండి శిష్యుడు పొందును. విద్యార్థి తన ఉపాధ్యాయునితో సంబంధము కలిగి వుండి తమ విద్యలో ముందడుగు వేయనిచో ప్రయోజనము పొందలేడు. ఇదే పరిస్థితి ధార్మికి శిష్యునిది. కావున సత్సంబంధము ఏర్పరచుకొని తమ విద్య, విజ్ఞానమును పెంచుకోవలెను. సత్యాన్వేషకుడు ఒక స్థాయికి చేరుకొని అక్కడే ఆగిపోకూడదు. లేనిచో దుష్ట షైతాన్ మరో వైపు అతణ్ణి మళ్లించును.

వారు అలైహిస్సలాం ఇట్లనిరి. నా బైఅత్ చేసినచో నన్ను అధికారి, న్యాయమూర్తిగా అంగీకరించండి. నేను చెప్తున్న విషయము అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనకు అనుగుణంగా చెప్తున్నానని నమ్మండి. ఇంకా ఇట్లనిరి. నన్ను నిరాకరించిన, నన్ను విమర్శించిన వారు నన్ను గుర్తించలేదు. కాని నన్ను అంగీకరించి విమర్శలు కలిగి వున్న వ్యక్తి ఎక్కువ దురదృష్టవంతుడు. ఎందుకనగా అతడు చూసినను అంధునిగా మిగిలిపోయెను.

వారు అలైహిస్సలాం తమ అవతరణ ఉద్ధేశము, కారణమును తెలుపుతు ఇట్లనిరి. దైవ ఏకత్వము, సత్ప్రవర్తనలు, ఆధ్యాత్మికతను వ్యాపింపజేయుటయే నా రాక అసలు కారణము, ఉద్ధేశము. దైవ ఏకత్వమేమనగా తమ ఉద్దేశము, లక్ష్యము, ప్రియునిగా, విధేయతార్హునిగా అల్లాహ్ తఆలాను మాత్రమే నమ్మవలెను.

సత్ప్రవర్తనలు అనగా మానవుడు ఎన్ని శక్తులు పొంది వచ్చినాడో వాటిని తమ తమ సమయము, సందర్భమును బట్టి వినియోగించవలెను. కొన్నిటిని పూర్తిగా పనికి రాకుండా వదిలి పెట్టి మరి కొన్నిటిపై చాలా శ్రద్ధ చూపుట సముచితం కాదు. దేవుని నిజమైన బంధము ఏర్పడినప్పుడు బహిర్గతమయ్యే గుర్తులు, సంకేతములనే ఆధ్యాత్మిక అంటారు. దైవ ఏకత్వము గురించి తన మనసులో ఎంత శ్రద్ధ, అభిమానము గలదో ప్రతి అహ్మది గమనించవలసిన అవసరమున్నది. ఇలాగే మనము మస్జిదులు నిర్మిస్తున్నప్పుడు వాటిని జనావాసాలుగా మార్చుటకు కూడ చింతించవలెను. ప్రతి అహ్మది ఉన్నత ప్రవర్తనములను వెల్లడించవలెను. మన సందేశమును అందించుటకు ఈ ఉత్తమ ప్రవర్తనలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. ఇంకా ఇట్లనిరి. అల్లాహ్ హక్కులు, ప్రజల హక్కుల చెల్లింపు ఉన్నత ప్రమాణములు ఏర్పడినప్పుడే ఆధ్యాత్మిక ప్రమాణము వెలువడును.

మనకు అల్లాహ్ తఆలాతో గట్టి అనుబంధము ఏర్పడినదా? మన నమాజులు ఉత్తమ ప్రమాణములు పొందాయా? మనము నమాజ్ సమయములలో ప్రాపంచిక పనులను విడిచి పెట్టి నమాజ్ కొరకు హాజరవుతున్నామా లేక కేవలం మస్జిదులను నిర్మించుటకు మాత్రమే శ్రద్ధ చూపుతున్నామా? మనము క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠిస్తున్నామా? మనము పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశములను అన్వేషించి, వాటిని ఆచరించుటకు ప్రయత్నిస్తున్నామా? మనము మన పిల్లలను ధర్మముతో జోడించుటకు శక్తిమేర కృషి చేస్తున్నామా? మనకు మన పిల్లల ప్రాపంచిక విద్య గురించి మాత్రమే చింతన గలదా లేదా వారి ధర్మము గురించి కూడ చింతన వున్నదా? పరస్పరం **రుహమావు బైనహుమ్** (అనగా పరస్పరము ఒకరితో నొకరు ప్రేమానురాగములు ప్రదర్శింతురు.) ను తలపించు విధంగా మన ఉత్తమ

సత్ప్రవర్తనలు ప్రమాణములను అందుకున్నాయా? మనము ఉన్నత ప్రవర్తనముల ఉదాహరణలను చూపిస్తు ఇతరులపై ఇస్లాం అందమైన బోధనను తెలుపుతున్నామా? మనము అల్లాహ్ హక్కులు, ప్రజల హక్కుల ప్రమాణములను ఎంత వరకు పొందామో మొదట మనము పరిశీలించుకోవలెను.

మనము ప్రపంచ వాసుల మనసులను గెలుచుకోవాలనే ప్రకటనతో ముందుకెళ్తున్నాము. మనము ప్రపంచమును దైవ ఏకత్వమును అంగీకరించేటట్లు చేయవలసి వున్నది. ప్రపంచమును దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదాల చెంతన చేర్చవలెను. ఈ కోణములో మనలోని ప్రతి ఒక్కరు తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. మనము ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తు ఈ ఉద్దేశమును పొందుటకు కృషి చేస్తామని, తమ సంతానమును, తరాలను కూడ ఇందుకు ఆదేశిస్తామని, దేవునితో అనుబంధము ఏర్పరచుకొను ఉత్సాహము ఒక తరం నుండి మరో తరంకు మారాలని ఒక నూతన సంకల్పముతో క్రొత్త శతాబ్దిలో అడుగు పెట్టవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! ఆమీన్.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ۔ وَنَشْهَدُ أَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*